SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

ఆంధ్రపత్రిక

కె.నారాయణ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 205

విజయవాడ, శుక్రవారం 28-10-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

భారత్, ఆరబ్ రిపబ్లిక్‌లమధ్య ఆర్థిక, సాంకేతికరంగాల్లో సహకారం

సమిష్టిఆధ్వర్యాన పారిశ్రామికసంస్థల నిర్వహణఅవకాశాలుకూడపరిశీలన

ఢిల్లీలో డిసెంబర్‌లో మంత్రుల సమావేశం: సమిష్టి ప్రకటనలో వెల్లడి: కైరోకు నాసర్ తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 27 :

భారత్, ఐక్య ఆరబ్ రిపబ్లిక్‌లమధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం విషయమై చర్చించేందుకు, పారిశ్రామిక, సాంకేతిక సంస్థలను సంయుక్తంగా నెలకొల్పడానికి గల అవకాశాలను అన్వేషించేందుకు రెండు దేశాల మంత్రులు వచ్చే డిసెంబరులో ఢిల్లీలో సమావేశం జరుపుతారని నేడిక్కడి సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

విబంధ రాజ్యత్రయ అధినాయక శిఖరాగ్ర సమావేశం తరువాత, ఐక్య ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ రెండు రోజుల అధికార పర్యటన అనంతరం నేడిక్కడ నాసర్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సంయుక్తంగా చేసిన ప్రకటనలో పై విషయాన్ని పేర్కొన్నారు.

అంతర్జాతీయ పరిణామాలను గురించి ఉభయులకు ఆసక్తి దాయకమైన విషయాల పైనా, పరస్పరం అభిప్రాయాలు తెలుసుకునేందుకు కనీసం ఏడాది కొకసారి రెండు దేశాల విదేశాంగ మంత్రుల లేదా ఉన్నతాధికారుల స్థాయిలో ఒకసారి ఢిల్లీ, మరోసారి కైరోలలో సమావేశాలు జరపాలని ఇద్దరు నాయకులు నిశ్చయించారు.

ఫ్రాన్సు, యుగోస్లావియా, జపాన్‌లతో మునుపేళం ఇటువంటి ఏర్పాటు చేసుకున్నది. భారత్, ఈజిప్టుల మధ్య కుదుర్చుకున్న సాంస్కృతిక ఒప్పందం ప్రకారం రెండేళ్ల కార్యక్రమాన్ని గురించి తగిన స్థాయిలో త్వరలో చర్చలు జరపాలని కూడా ఇద్దరు నాయకులు అంగీకరించారు.

వివిధ రంగాలలో శాస్త్రజ్ఞులను అధిక సంఖ్యలో పరస్పరం పంపించుకోడానికి తోడ్పడుతున్న శాస్త్రీయ ఒప్పందం సమిష్ట ప్రయోజనాలకు దోహద పడుతున్నందుకు నాసర్, ఇందిరాగాంధీలు సంతృప్తి ప్రకటించారు.

రెండు దేశాలమధ్య అతి సన్నిహితంగావున్న సంబంధాలను గురించి ఇద్దరు నాయకులు ఎట్టి అరమరికలు లేకుండా, స్నేహభావంతో పర్యాలోచించారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించి, పటిష్టం చేసే విషయమై కూడా వీరు పరిశీలించారు.

భారత్, ఈజిప్టుల మధ్య దిన దిన ప్రవర్ధమానమవుతున్న స్నేహ, సద్భావాల పట్ల, తమ గాఢ సంతృప్తి ప్రకటిస్తూ, సమస్త విధానాలైన విబంధ విధానం, శాంతియుత సహజీవనం, ప్రపంచంలో శాంతి సాధనకు వివిధ దేశాల మధ్య ప్రోత్సాహకరమైన సహకారం—వీటి ప్రయోజనాలకోసం రెండు దేశాల మధ్య ప్రగాఢ మైత్రి కొనసాగాలన్న విశ్వాసాన్ని వ్యక్త పరచారు.

ఢిల్లీలో వుండగా తన పట్ల చూపిన ఆతిథ్యానికి శ్రీ నాసర్ కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వం, ప్రజలు, తనకు, తన ప్రతినిధి వర్గానికి ఇచ్చిన హార్దిక స్వాగతానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని ఇందిరా గాంధీ కు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

నాసర్ కయిరో పయనం: రాష్ట్రపతి ప్రభృతుల వీడ్కోలు

యునైటెడ్ ఆరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థ విమానంలో అధ్యక్షుడు నాసర్ నేటి ఉదయం ఇక్కడనుండి కైరో బయలుదేరి వెళ్లిన సందర్భంలో ఘనంగా వీడ్కోలు ఇవ్వబడింది.

వీడ్కోలు చెప్పడానికి పాలం విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్రపతి రాధాకృష్ణన్, అధ్యక్షుడు నాసర్‌ను ఆలింగన చేసుకున్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కేబినెట్ మంత్రులు, రక్షణ ప్రతినిధులు, అధికార, ఆనధికార ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

నాసర్ విమానంలోకి ప్రవేశించినప్పుడు గౌరవ సూచకంగా 21 తుపాకులు ప్రేల్చబడినాయి.

అసన్సోల్ రైల్వేస్టేషన్ పై విద్యార్థుల దాడి

టెలిఫోన్ పరికరాలు, దీపాలు ధ్వంసం

జైపూర్, అక్టోబర్ 27 : సమ్మె సిద్ధమవుతున్న బోర్డర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు విశ్వరాత్రి పురేరా జైపూర్‌మధ్యనున్న అసల్‌పూర్ రైల్వేస్టేషన్‌లోని టెలిఫోన్ పరికరాలను దీపాలను బద్దలుకొట్టారు.

రైలు సూర్గానికి వారు ఆవరోధాలుకూడా కలిగించారు. వాటిని ఆ తర్వాత పోలీసులు తొలగించివేశారు. ఇతర అవాంఛనీయమైన సంఘటనలేవీ జరగలేదు. జైపూర్‌నుంచి హనూమాన్‌గఢ్ వెళ్లుతున్న పోలీసులను తరలించారని, అధికారులు చెప్పారు. విద్యార్థులెవరూ అరెస్టుకాలేదు.

సుమారు ఒక మైనంతీరిందటు విద్యార్థుల సమ్మె కారణంగా జోబ్నేర్ కళాశాలమూతపడ్డది. పోయిన సోమవారమునాడు కళాశాల తిరిగి ప్రారంభమైనప్పటికీ, విద్యార్థులింకా తరగతులకు హాజరుకావడంలేదు.

జైపూర్‌జిల్లా కలెక్టరు నిన్న జోబ్నేర్‌వెళ్లి, విద్యార్థుల కోరికలపై కళాశాల టీచర్లతోను, విద్యార్థి ప్రతినిధులతోను చర్చలు జరిపారు.

పరీక్షలలో హార్మింగ్ పద్ధతిని హూర్చాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాల మహాసభ ఏర్పాటు చేసి ఈ విషయం పరిష్కరించవలసి ఉంటుందని వైస్ చాన్సలర్ డాక్టర్ మహాజన్ విద్యార్థులతో చెప్పారు. ఆ సమాధానం లక్ష్యపెట్టకుండా విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.



కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖలో మంత్రి శ్రీ ఎ. ఎం. భాటియ ఈనెల 24 న పరిశీలించిన అవడిలోని టాంక్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఆయనకు టాంకులో ఫ్యాక్టరీమేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. సోంథి తిప్పారు.

విద్రోహ నాగులతో చర్చలుప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

విద్రోహ నాగాల ప్రతినిధి వర్గం శ్రీ కుఘాటోసుఖాయి నాయకత్వం క్రింద నేటి మధ్యాహ్నం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో ఒక గంటసేపు సంభాషణలు జరిపారు.

నేటి చర్చలలో పేర్కొనదగు ప్రగతి ఏదీ సాధ్యం కాలేదని తెలుస్తోంది. బహుశా పరిస్థితి మరింత దిగజారిపోనూలేదు. రేపు ఉదయం భారత ప్రభుత్వ అధికారులు కొందరితో నాగా ప్రతినిధ్యం కల్పుకుని చర్చలు జరుపుతారు. అటు తర్వాత మధ్యాహ్నం ప్రధాని ఇందిరాగాంధిని తిరిగి కల్పుకుని చర్చలు కొనసాగిస్తారు. ఇరు పక్షాలు కూడా పరస్పరాభిప్రాయాలను మరింతగా తెలుసుకుని తద్వారా నాగా సమస్యను పరిష్కరించాలనుకుంటున్నారని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు. ఇంతకన్నా మరేమీ చెప్పలేను అని ఆ ప్రతినిధి ఇతర వివరాలపై ప్రశ్నలకు జవాబుచెప్పారు.

—:o:—

మక్దుం మొహియుద్దీన్ నిరాహార దీక్ష

అక్కుళ్ళు ధర 69 పైసలు చేయాలని కోరుతూ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 27: రాష్ట్ర శాసన మండలిలో మితవాద కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్ (59 వయస్సు) అక్కుళ్ళు, బియ్యం కి. గ్రాం. 1కి 69 పైసల చొప్పున అమ్మాలని కోరుతూ, సచివాలయం ముందు నేడు నిరవధిక ఉపవాస దీక్ష ప్రారంభించారు.

ఇప్పుడు అక్కుళ్ళు కి. గ్రాం. 79 పైసలకు అమ్ముతున్నారు.

జంట నగరాలలో వంట నూనెలు, పప్పులు, చింతపండు, మిరపకాయలు వాకధరకు దొరుకుతున్నాయని విక్రయించాలని కూడా శ్రీ మహియుద్దీన్ గట్టిగా కోరుతున్నారు.

ఉపవాసం ఉపక్రమించే ముందు కోర్కెలను కార్మికుల సమావేశంలో శ్రీ మక్దుం మొహియుద్దీన్ విపులీకరించారు.

చండీఘర్, అక్టోబరు 27: హర్యానా శాసనసభా కాంగ్రెసు నాయకుడు శ్రీ భగవత్‌దయాల్‌శర్మను హర్యానా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ శ్రీ ధర్మవీర్ నేడు కోరారు.

అస్సాం విద్యామంత్రి శ్రీ బారువా రాజీనామా

షిల్లాంగ్, అక్టోబర్ 27 : అస్సాం విద్యామంత్రి శ్రీ డి. కె. బారువా నేడు ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహాకు తమ రాజీనామా సమర్పించారు.

శ్రీ బారువా రాజీనామా పత్రం తమకు ఒక మంత్రి ద్వారా అందిందని శ్రీ బారువా తమకు కలుసుకోలేదని శ్రీ చాలిహా విలేకరులకు తెలియజేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సలహాపై తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారని కూడా శ్రీ చాలిహా తెలిపారు.

శ్రీ బారువా పార్టు పోలిటీలో తాను నిర్వహించ గలమని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

మంత్రి వర్గంలో ఖాళీ భర్తీ చేస్తున్నారా అని అడిగిన విషయాలు నిర్ణయించలేదన్నారు. రాజీనామా లేఖను గవర్నరుకు ఆమోదించవలసిందిగా సంప్రదించ గలిగిందని ముఖ్య మంత్రి చెప్పారు.

గవర్నరు శ్రీ విష్ణుసహాయ్ ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నారు. ప్రధాన మంత్రితో అక్కడి నాగ నాయకులకు సంధ్య సంభాషణల సందర్భంగా వారు న్యూఢిల్లీ వెళ్లారు.

శ్రీ బారువాను రాజీనామా చేయవలసిందని శ్రీ కామరాజ్ సలహా ఇచ్చినట్లు అందుకు ఆయన, సమ్మతించినట్లు తెలిసింది.

రాజకీయ కారణాల దృష్ట్యా వైస్ ఛాన్సలర్ల నియామకం

శ్రీ చాగ్లా నిశిత విమర్శ: "వారి నాయకత్వం లోపమే విద్యార్థుల ఆందోళనకు కారణం"

న్యూఢిల్లీ, అక్టోబర్ 27:

విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల పదవులకు సరిలయిన నాయకత్వం లేకపోవడం విద్యార్థుల ఆందోళనకు ఒక కారణమని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం సి. చాగ్లా నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశంలో పేర్కొన్నారు. పెక్కు సందర్భాలలో ఈ ఉపాధ్యక్షుల నియామకం రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా జరగడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకంపై శ్రీ చాగ్లా చేసిన విమర్శతో కార్యవర్గ సభ్యులలో పలువురు ఏకీభవించారు. విద్యార్థుల నిజమైన ఇబ్బందులను పరిశీలించడం జరుగలేదన్న విమర్శలోకూడా వారు అంగీకరించారు. పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు వీడ్కోలు ఇవ్వడానికి విమానాశ్రయానికి వెళ్లినందున కార్యవర్గ సమావేశానికి పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ అధ్యక్షత వహించారు.

విద్యార్థుల సమస్యలను గురించి కార్యవర్గం మొత్తము రెండు గంటలసేపు చర్చించింది.

వోడిపోయిన మంత్రులను, రిటైర్ అయిన అధికారులను, రిటైర్ అయిన హైకోర్టు న్యాయమూర్తులను, రాజకీయవేత్తలను విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులుగా నియమించరాదని శ్రీ రఘునాథసింగ్ చెప్పారు.

ఉపాధ్యక్షుల నియామకానికి జాతీయ స్థాయిలో ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ హెచ్.సి. మాథుర్ సూచించారు.

శ్రీ చాగ్లా మాట్లాడుతూ విద్యార్థుల ఆందోళన పూర్తిగా శాంతిభద్రతల సమస్య కాదన్నారు. వారి నిజమైన కోర్కెలను తీర్చడం జరుగలేదన్నారు. అనేక వ్యయప్రయాసలకు లోను కావసరము లేకుండా అమలు జరపడానికి వీలయిన విషయాలుకూడా చాలా ఉన్నాయన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖతో సంప్రదించి విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను నియమించే సంప్రదాయం ఉండాలన్నారు.

—:o:—

గోవధ నిషేధంపై ప్రజల తీవ్ర భావాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: పార్లమెంటులోని సీనియర్‌కాంగ్రెసు సభ్యులు శ్రీ రఘునాథసింగ్, శ్రీ రామేశ్వరతాంతియా ప్రభృతులు దేశీయాంగమంత్రి శ్రీ బి. ఎల్. నందాను నేడు కలుసుకొని గోవధ నిషేధం గురించి ప్రజలలో గల తీవ్రమైన భావాలను గురించి తెలియచేశారు.

దేశీయాంగమంత్రితో వారు సుమారు గంటసేపు మాట్లాడారు.

ఉస్మానియా కొత్తవైస్ ఛాన్సలర్

పిన్నమనేని నరసింహారావు నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 27 : గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పిన్నమనేని నరసింహారావును, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా నియమించారు.

మూడేళ్లపాటు ఈ పదవిలో ఉండేట్లుగా ఛాన్సలర్ ఈ నియామకం చేశారు.

శ్రీ నరసింహారావు వయస్సు 53. పది సంవత్సరాల నుంచి వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా ఉంటున్నారు.

శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల పాలక ప్రణాళికల బోర్డులో కూడా వీరు సభ్యులుగా ఉన్నారు. ఆలిండియా మెడికల్ కౌన్సిల్‌లో కూడా వీరికి సభ్యత్వం ఉంది.

తుంగభద్ర ఆయకట్టు ప్రాంతంలో అధికోత్పత్తి

గుల్బర్గా, అక్టోబర్ 27 : పనబర్ మొదటి వారంలో రాయచూర్, బళ్లారి జిల్లాలలోని తుంగభద్ర ఆయకట్టు ప్రాంతాన్ని వ్యవసాయ నిపుణుల సంఘం సందర్శిస్తారు.

విశాఖఉక్కుఫ్యాక్టరీ: అమృతరావు దీక్షపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన

అనేక చోట్ల విద్యార్థుల సమ్మెలు, సానుభూతి ఉపవాస దీక్షలు, హర్తాళ్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి: హైదరాబాద్, అక్టోబర్ 27 :

నిరవధిక ఉక్కుకర్మాగారాన్ని విశాఖపట్నంలో నెలకొల్పాలని కోరుతూ శ్రీ అమృతరావు చేస్తున్న నిరవధిక నిరశన వ్రతానికి సానుభూతిగా జరుగుతున్న ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా వేగం పుంజుకుంటున్నట్లు రాజధానికి అందుతున్న సమాచారం తెలుపుతున్నది.

నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్న అమృతరావుకు సానుభూతిగ, రాష్ట్రంలోని పలుచోటలలో విద్యార్థులు, కార్మికులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు సమ్మెలు, నిరాహారదీక్షలు ప్రారంభించినట్లు, ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వైర్‌లెస్ సమాచారం ముమ్మరంగా చేరుతున్నది

శ్రీ అమృతరావు నిరవధిక ఉపవాస దీక్ష ప్రారంభించి నేటికి 13వ రోజు. ఆయన పరిస్థితి క్షీణించి పోతున్నది.

తిరుపతిలో వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలకు చెందిన యిరువురు విద్యార్థులు శ్రీ అమృతరావు దీక్షకు సానుభూతిగా నేటి ఉదయం 8 గంటల నుంచి ఉపవాస దీక్ష ప్రారంభించారు.

ఈ విద్యార్థులలో ఒకరు శ్రీ చంగయ్య, 48 గంటలు, రెండవవారు రాజగోపాల నాయుడు 64 గంటలు ఉపవాసం కొనసాగిస్తారని తెలుస్తోంది.

ఏలూరులో సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థి నేడు 24 గంటల ఉపవాస దీక్ష ప్రారంభించాడు.

పశ్చిమ గోదావరి స్వతంత్ర పార్టీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. చౌధురి ఒక రోజు దీక్షను నేటి ఉదయం విరమించారు.

మరొక వార్త మనమరించి, సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థులు, కె. పి. డి. టి. హైస్కూలు విద్యార్థులు, సుబ్బమ్మదేవి హైస్కూలు విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలని నినాదాలు చేస్తూ, విద్యార్థులు పూలేగింపులు కూడా ఏలూరు, భీమవరంలో జరిపినట్టు తెలుస్తున్నది.

చిత్తూరు జిల్లాలోని వ్యవసాయ కళాశాల, పశువైద్య కళాశాల ఆర్ట్స్ కళాశాల యూనివర్సిటీ కళాశాలల విద్యార్థులు 26వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. శ్రీ అమృతరావు పట్ల సానుభూతిగా విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు. తిరుపతిలో నిన్న ప్రశాంతంగా పూరేగింపులు జరిపారు.

విశ్వవిద్యాలయం ఆవరణలో నిన్నటి నుంచి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాలలో బి. ఎస్. సి. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్రీ హెచ్. రఘునాథ రెడ్డి నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాలలకు, ఇంజనీరింగ్, ఆర్ట్స్ కళాశాలకు చెందిన 15 వందల మంది విద్యార్థులు నిన్న సమ్మె చేశారు.

ఇసాకు సాటో సి.ఎస్.ఆర్ చర్చలు

రెండు దేశాల సహకారం పట్ల జపాన్ ప్రధాని ఆసక్తి

టోక్యో, అక్టోబర్ 27 : భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. యస్. జా జపాన్ ప్రధాన మంత్రి శ్రీ ఇసాకు సాటోను కల్సుకుని ఆయనకు ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమావేశం గురించి వివరాలను తెలియజేశారు. ఈ సంభాషణలు 35 నిమిషాలసేపు జరిగాయి.

టోపు యిక్కడ ప్రారంభం కానున్న భారత జపాన్ సంప్రదింపుల సమావేశాలలో పాల్గొనే ప్రాతినిధ్యానికి నాయకత్వం వహించి వచ్చిన శ్రీ సి. యస్. జాతో జపాన్ ప్రధాని ఇసాకు సాటో భారత జపాన్ మధ్య సహకారానికి జపాన్ శాయశక్తులా సహకరించ గలదని, చెప్పినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ నిర్ణయం తక్షణం ప్రకటించాలి: అఖిలపక్షసభ తీర్మానం

విశాఖపట్నం, అక్టోబరు 27

ఐదవ ఉక్కు కర్మాగారం తక్షణ ప్రకటన కోరుతూ రాష్ట్ర అఖిలపక్ష కార్యాచరణ సంఘంవారు నేడిక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి యింట సమావేశమై ఉక్కు కర్మాగార స్థాపన కోరుతూ ఒక సమగ్రమైన తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ సమావేశంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, జనసంఘం, స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుల ఉపనాయకులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఈ దిగువ తీర్మానం చేయబడింది:

"ఉక్కు కర్మాగార అఖిల పక్ష సంఘం, ఉక్కు కర్మాగారం నిమిత్తమై ఆమరణ నిరశన వ్రతం సాగిస్తున్న శ్రీ అమృతరావును అభినందిస్తున్నది. ఆయన త్యాగనిరతిని ప్రశంసిస్తున్నది. ఈ నిస్వార్థ త్యాగమనుసరించి ఆంధ్రులు ఈ విషయంలో ఎంత ఆందోళనవెంది నిస్పృహ చెందుతున్నారో తెలియజేస్తున్నది. ఈ పరిస్థితి కేంద్రప్రభుత్వంఅవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఇది ప్రతిబింబిస్తున్నది. ముఖ్యముగా విశాఖపట్నంలో 5వ ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో ఇది మరింత వ్యక్తమవుతున్నది. ఈ కర్మాగారాన్ని ఇక్కడ నెలకొల్పాలని ప్రాతిపదిక నిర్దేశకాలేనే ఉన్నది. అసలు దీనిని ప్రభుత్వమే ఇక్కడ ఏర్పాటుచేయడానికి సంకల్పించి ఉన్నది. దాని ఆశయంపై ప్రకటనలో జరుగుతున్న జాప్యం, ఉద్దేశకులుకు దారితీయునదిగా ఉన్నది. ఒక చెంప శ్రీ అమృతరావు 20 పౌనుల బరువు కోల్పోయి, తిమిర్లతోబాధపడుతూక్షీణించిపోతూఉంటేరాష్ట్ర ప్రభుత్వంకాని, కేంద్రప్రభుత్వంకాని దీనిని పట్టనట్లు ఉండడం పరిణామాలను గ్రహించిన జాడ కానరాలేదు. తంతులద్వారా, ప్రాతినిధ్యాలద్వారా పరిస్థితులు విడమర్చి తక్షణమే ప్రకటన యాలని కోరడం జరిగినా పరిస్థితి అట్లానే ఉన్నది. ప్రభుత్వం తొలినాటికి ప్రకారంఉక్కు కర్మాగార స్థాపనకై జరిగిన సిఫార్సులను లక్ష్యంపులు లేకుండా అమలు చేయడానికిపూనుకొని అట్టి ప్రకటన చేయకపోవడము మిక్కిలి శోచనీయమైనది. "ఈ అఖిలపక్ష సంఘం విశాఖపట్నం ప్రజలు ఈ విషయంలో చూపుతున్న శ్రద్ధపట్ల వారిని అభినందిస్తున్నది.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకై హర్తాళ్‌లో పాల్గొని ఉత్సాహాన్ని చూపిన ఆంధ్రప్రజలను ఈ సంఘం అభినందిస్తున్నది.

ఆంధ్రప్రజలకు ఈ విషయమై ఆందోళనను ఇనుమడింపజేయమని ఈ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల సమ్మె

విశాఖపట్నం, అక్టోబర్ 27 : విశాఖలో అయిదవ ఉక్కు కర్మాగారం స్థాపనకై నేటికి 13 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ టి. అమృతరావుపట్ల సానుభూతితో ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల విద్యార్థులు నిరవధికంగా సమ్మెచేయుటకు నిర్ణయించారు. విద్యార్థులు ఇప్పుడు సమ్మె చేస్తున్నారు.

ఈ విషయం విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. నిరవధికంగా సమ్మె చేయాలని 16 మంది, కొంత నిర్ణీత కాలంలోపే సమ్మె చేయాలని 10 మంది వోటుచేశారు. సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ రామానాథంకూడా హాజరయినారు.

రాష్ట్ర శాసనసభ్యులు, పార్లమెంటులో రాష్ట్రంనుంచి ఎన్నికైన సభ్యులు విశాఖ ఉక్కు కర్మాగారం విషయమై రాజీనామాలు చేయాలని విద్యార్థి సంఘం తీర్మానించింది.

అంగ్లో—అమెరికన్ నిపుణుల బృందం సిఫార్సులను నిర్లక్ష్యం చేసినందుకు పంతం తీర్మానంలో కేంద్ర ప్రభుత్వమును నిశితంగా విమర్శించారు.

అందరూ ఈ సమస్యలో ఆసక్తి చూపిస్తున్నారు గనుక తగినచర్యలను వివరించవలసిందిగా ఆయన అన్నారు.

మిగత 2వ పేజీలో

ఉస్మానియా అధ్యాపకుల మూకుమ్మడి సెలవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 27- ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్వతంత్ర ప్రతిపత్తి కావాలన్న తమ కోర్కెను సూచించే చర్యగా అధ్యాపకులు మూకుమ్మడిగా సెలవు పెట్టడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలలు నేడు పని చేయడం లేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి పండితి లుచ్చిన పిలుపును పురస్కరించుకొని అధ్యాపకులు ఈ చర్యను తీసుకున్నారు.

కొత్త ఉపాధ్యక్షుని నియామకంతోను విశ్వవిద్యాలయం సవరణ చట్టం అమలును కొంతకాలంపాటు నిలిపివేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు.

—:o:—

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 27 : గుంటూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యకర్తలు ప్రముఖుల నేడిక్కడ సమావేశమైనారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గొతులచప్పున సమావేశానికి వచ్చారు. జిల్లాలో వివిధ భాగములకు, లోక్‌సభ నియోజక వర్గాలకు పార్టీ అభ్యర్థులను నియమించే విషయమై సమావేశంలో చర్చించారు.

"రెండవ జాబితా ఉండే అవకాశం"

రఘురామయ్య వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 27 : ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం న్యాయంగా నిష్పక్షికంగాను వ్యవహరిస్తే కేంద్ర ఎన్నికల సంఘానికి రెండవ జాబితా సిఫారసు చేయవల్సిన అవసరం ఉండదని కేంద్ర మంత్రి సిండికేటు ప్రముఖుడు కె. రఘురామయ్య నేడిక్కడ విలేకరులతో సూచించినట్లు చెప్పారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘం ఎక్కువ పాలబుద్ధితో వర్గ దోరణితో వ్యవహరిస్తే రెండవ జాబితా పంపవల్సి వస్తుంది అని ఆయన అన్నారు.



పరీక్షలు

"Account Test (Andhra Pradesh) Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts I, II ExecutiveOfficers, P.W.D.& Zilla Parishad Tests. Apply:Account Test Institute Madras-8"

సెంట్రల్ రైల్వే
నోటీసు

తేది 1—11—66 నుండి 16 వ 5 న్యూఢిల్లీ—పెద్దాపు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ విదిషాపద్మ మూడు నిముషముల వేళలు నియమబద్ధంగా అనుసరించు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు
ఫారెస్టు డిపార్టుమెంటు
వేలం నోటీసు

తూర్పు తూర్పు ఫారెస్టు డివిజనులో వెంటు రిజర్వులందువులు, అన్‌రిజర్వు అడవులలోని యంత్ర చిల్లర ఫలసాయం 21-11-66 తేది సాయంత్రం 2 గంటలకు చిత్తూరు తూర్పుజిల్లా ఫారెస్టు ఆఫీసులోనుండగాని, రేంజి ఆఫీసుల నుండిగాని పొందవచ్చును.

సి హెచ్ లక్ష్మీపతి,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
చిత్తూరు, తూర్పు డివిజన్.

వ్యాపారము

రు.110/—వేలుగల సెకండ్ ట్రాన్సిస్టర్లు విక్రయించినందుకు రు500/—సంపాదించండి. మరితులకు మరియు నమూనాట్రాన్సిస్టర్లకు వ్రాయండి. VERMA & Co. Agents) P B. 1222 (A. P.) Delhi—6.

ఏజంటు కావలయును

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రికతప్ప, సచిత్రవారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు సబ్‌ఏజెంటర్లు కావలెను.

పూరు		జిల్లా
చెరుకుపల్లి	—	గుంటూరు
చుండూరు	—	,,
దొడ్డకొండ	—	నెల్లూరు

మేనేజరు : ఆంధ్రపత్రిక

అణ్వస్త్రవ్యాప్తినిరోధం: సమితిలో భారత్ సహా పిబంధరాజ్యాలతీర్మానం

(ఆంధ్రపత్రిక విలేకరి)

న్యూయార్క్, అక్టోబరు 27: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం సమస్యపై గత ఏడాది సమితి సర్వప్రతినిధి సభ తీర్మానంలో సూచించిన సూత్రాలకు గట్టిగా కట్టుబడి ఈ విషయంపై సత్వరంగా ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుతూ భారత్, ఇతర నిబంధ రాజ్యాలు సమితి రాజకీయ సంఘంలో నేడొక తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

సమితి రాజకీయ సంఘం ముందు సోవియెట్ ప్రతిపాదించిన తీర్మానం, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి చేసే తాత్కాలిక విజ్ఞప్తి ఏకపక్షంగా కట్టుబడేదిగా వుండరాదన్న నిబంధ దేశాల సూచన మేగకు సవరణలు చేస్తూ అమెరికా, బ్రిటన్, నిబంధ రాజ్యాల సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం పరిశీలనలో కలవు.

సమితి గత ఏడాది చేసిన తీర్మానానికి కట్టుబడి వుండాలని, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై సత్వరంగా ఒప్పందం కుదుర్చుకొనడానికి చర్యలు తీసుకోవలసిందిగా అన్ని దేశాలను కోరాలని, ఈ అంశంపై గత ఏడాది సర్వ ప్రతినిధి సభ చేసిన తీర్మానంలో సూచించిన సూత్రాలకు అన్ని దేశాలు కట్టుబడి వుండవలసిందిగా విజ్ఞప్తి చేయాలని నిబంధ రాజ్యాల ముసాయిదా తీర్మానం సూచిస్తున్నది.

తమ భూభాగాలలో అణ్వస్త్రాలు లేని అణ్వస్త్ర రహిత దేశాలపై అణ్వస్త్రాలు ప్రయోగించమని, అణ్వస్త్ర ప్రయోగం బెదిరింపులు కూడా చేయమని, అణ్వస్త్ర దేశాలు హామీ ఇవ్వాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది. దీని అర్థం ఈ హామీ నిబంధ రాజ్యాలకు మాత్రమే చెందుతుంది కాని తమ భూభాగాలలో అణ్వస్త్ర కేంద్రాలు నెలకొల్పడానికి అణ్వస్త్ర దేశాలకు అనుమతి ఇచ్చే విధి సైనిక కూటములు సభ్య దేశాలకు కాదు.

ఇది ఇలా వుండగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై చర్చకుగాను అణ్వస్త్ర రహిత దేశాల సమావేశం ఏర్పాటు చేయడానికి ఒక తీర్మానం ద్వారా సమితి సర్వప్రతినిధి సభ ఇర్వురు చూరగొనడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం తీవ్ర వ్యతిరేకత గురి అవుతున్నది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ షరీ పుట్టో ఫిర్యాదా సర్వ ప్రతినిధి సభముందు ప్రసంగిస్తూ ఈ సూచన చేశారు. అప్పటి నుంచి దీనికి మద్దతుకోసం పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. ఈ అంశంపై తమ వైఖరిని సర్వ ప్రతినిధి సభ సత్య దేశాలకు పాకిస్తాన్ పంచిపెట్టింది. అయితే దీని ప్రయోజనం ఏమిటని, ఇందులో పాకిస్తాన్ లక్ష్యం ఏమిటని పెక్కుమంది ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. దీనికి మొదటి కారణం అణ్వస్త్ర వ్యాప్తికి పాకిస్తాన్ వ్యతిరేకంకాదు. చైనా విషయంలో అసలు కాదు. రెండవది అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం విషయంలో పాకిస్తాన్‌కు ప్రధానంగా, ఒక్క భారత్‌పైనే దృష్టి నిమగ్నమై వున్నట్టు కనపడుతున్నది.

అణ్వస్త్రాలు కల దేశాలు, కొత్త దేశాలు అణ్వస్త్ర వ్యాప్తి విషయంలో ఆందోళన చెందుతున్న అణ్వస్త్ర రహిత దేశాలు పాకిస్తాన్ ప్రతిపాదనను కొత్త వ్యూహంగా భావిస్తున్నాయి.

అయితే పాకిస్తాన్ సూచించిన సభ ప్రయోజనం ఏమైనా, దీనిని పాకిస్తాన్ సూచించిన కారణం, ఇది ప్రపంచ నిరాయుధీకరణకు తోడ్పడవచ్చునని పెక్కుమంది సభ్యులు భావిస్తున్నారు.

—:o:—

నిజామాబాద్ డి.సి.సి. సిఫారసులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26—నిజామాబాదు జిల్లా కాంగ్రెసు కార్యవర్గంలోని 24 మందిలో అధిక సంఖ్యాకులైన అధికారిక సభ్యులు 18 మంది సోమవారంనాడు నిజామాబాదులో సమావేశమై ఈ క్రింది వారిని లోక్‌సభకు, రాష్ట్ర శాసన సభకు జిల్లాపంచి పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థులుగా సిఫారసు చేశారు :—

శాసన సభకు :—

పాలకొండ: ఎం. గంగాధరరావు.

ఆర్మూరు :—గంగారెడ్డి లేక లింగారెడ్డి

కామారెడ్డి :—వెంకటరామరెడ్డి లేదా నారాయణరెడ్డి లేక బదల్‌చంద్ బైన్ లేక రాజేశ్వరరావు.

ఎల్లారెడ్డి :— శంకరదేవ్ లేక నల్లాల్ది భీమరావు లేక బి.ఎస్.వీరయ్య లేక సిరిసింహులు.

బన్స్వాడ :—నాగ్లలింగయ్య లేక మాధవరావు దేశపాండే లేక నాథ్ రాజులు లేక సంకాంత్ నారాయణ.

జుక్కల్ :—సంకాంత్ నారాయణ లేక మాధవరావు దేశపాండే.

బోధన్ :—డాక్టర్ కె. వి. రెడ్డి.

నిజామాబాద్ :—సీరిపురం సరసింగరావు లేక శ్రీమతి కమలాదేవి లేక మీర్జా మహిద్ అహమ్మద్ బేగ్ లేక ఎహమ్మద్ అబ్దుల్లా బిన్ అహమ్మద్

లోక్ సభ :—

నిజామాబాద్ :—జి. గంగారెడ్డి లేక జి. విఠల్‌రెడ్డి లేక ఎం. నారాయణ లేక జె. ఎం. శామి.

మెదక్ :—శ్రీమతి సంగం లక్ష్మిబాయి.

కరీంనగర్ :— జె. రమాపతిరావు లేక జి. విఠల్‌రెడ్డి లేక ఎ. కిషన్‌రెడ్డి.

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

అధిక అల్ప సంఖ్యాక వర్గాలచే జాబితాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు26— మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ రామచంద్రరావు కల్యాణి అధ్యక్షతన సమావేశమై, శాసన సభ, లోక్ సభ స్థానాలకు ఈ జిల్లానుంచి పోటీ చేసేందుకై దిగువ సభ్యులు అధిక సంఖ్యాకుల బలంతో సిఫార్సు చేసింది. సమావేశానికి మొత్తం 20 మంది సభ్యులలో 19 మంది హాజరయ్యారు. 12 మంది సభ్యులు అధికార వర్గం జాబితాను సమర్థించారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన ఏడుగురు సభ్యులు విడిగా వేరొక జాబితా తయారు చేశారు.

లోక్‌సభ, శాసన సభ స్థానాలకు అధికారం ఈ దిగువ అభ్యర్థులను సిఫార్సు చేసింది:

లోక్‌సభ :

నిజామాబాద్‌నగర్—శ్రీ పి.జానకిరామరావు

నాగర్ కర్నూల్—శ్రీ జె. బి. సుత్యాలరావు,

శాసన సభ :—

అచ్చంపేట :—డాక్టర్ కె.నాగన్న, నాగర్ కర్నూల్—శ్రీ కె. జనార్దన్‌రెడ్డి,కల్వకుర్తి—శ్రీ డి. దామోదరరెడ్డి లేదా శ్రీ ఎస్.జైపాల్ రెడ్డి, జడ్చర్ల—శ్రీ ఎం. రామ్‌చందర్‌రెడ్డి లేదా శ్రీ జి. నిత్యానాథం, మహబూబ్ నగర్—శ్రీ కె. అచ్యుతరెడ్డి లేదా శ్రీ ఎస్. రంగయ్య, షాద్‌నగర్— శ్రీ ఎం. ఎల్. శ్యామరావు లేదా శ్రీ పి. వెంకటస్వామి లేదా శ్రీ కిరన్ కుమార్ లేదా శ్రీ రాధాకృష్ణ లేదా అశాదేవి, లేదా సుబ్బితాదేవి, తొల్లూపూర్—శ్రీ కె. రంగదాస్, మక్తల్—శ్రీ వి. రామచంద్రరెడ్డి, అలంపూర్—శ్రీ డి. గోవిందరెడ్డి, లేదా శ్రీ చంద్రశేఖరరెడ్డి, గద్వాల—శ్రీ డి. కె. సత్యారెడ్డి, అమరచింత—శ్రీ డి. మురళీధరరెడ్డి లేదా శ్రీ డి. ఎ. అదం, మక్తాల్—శ్రీరామచంద్రరావు కల్యాణి, కొడంగల్—శ్రీ రాజ మల్లయ్య లేదా శ్రీఅబ్దుల్ ఖయ్యూమ్ లేదా శ్రీ వెంకట్రావుయ్య లేదా శ్రీ చెన్నప్ప.

అచ్చంపేట శాసన సభ నియోజక వర్గానికి డాక్టర్ కె. నాగన్నను ఉభయ వర్గాలను వారు సిఫార్సు చేశారు.

మెదక్ జిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

అధిక సంఖ్యాక వర్గాల జాబితా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26: మెదక్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఈ 24 వ తేదీ శ్రీ పి. జనార్దన్‌రావు అధ్యక్షతన సంగారెడ్డిలో పి. రామచంద్రారెడ్డి, లోక్‌సభ, శాసన సభాస్థానాలకు పోటీ చేసేందుకై దిగువ అభ్యర్థులతో ఒక జాబితాను ప్రదేశ్ ఎన్నికల సంఘానికి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

కార్యవర్గంలోని మొత్తం 21 మంది సభ్యులలో 14 మంది సమావేశానికి హాజరయ్యారు.

శాసనసభ:

జహీరాబాద్—శ్రీ ఎం. బాగారెడ్డి, సంగారెడ్డి—శ్రీ బి.నరసింహారెడ్డి, నారాయణఖేడ్: శ్రీ ఇందుపుసేత్కార్, అందోల్— శ్రీ సి. రాజమరిసింహా, మెదక్— శ్రీ ఎ. రామచంద్రారెడ్డి లేదా శ్రీమతి ఎస్. ఎల్. దేవి,రామాయంపేట— శ్రీ వి. చంద్రయ్య, నరసాపూర్—శ్రీ కె. కొండారెడ్డి లేదా శ్రీ ఎస్.యాదగిరి, గజ్వేల్— శ్రీ జి. సాదయ్య, సిద్దిపేట—శ్రీ పి. వి. రాజేశ్వరరావు, దుబ్బాక్— శ్రీ భాజా మొయినుద్దీన్ లేదా శ్రీ పి. సోమేశ్వరరావు.

లోక్ సభ.

మెదక్—శ్రీమతి సంగం లక్ష్మీబాయి లేదా శ్రీ జె. రాజిరెడ్డి, సిద్దిపేట—శ్రీ జి. వెంకటస్వామి.

బిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగన్నాథరావు అధ్యక్షతను జరిగిన ఈ సమావేశం అక్టోబరు 20 వ తేదీన జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ చంద్రయ్య అల్ప ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశం "అక్రమమైన పని" పేర్కొంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. శ్రీ చంద్రయ్య అధ్యక్షతన పార్టీ "బహిష్కరించటం" జరిగింది. ఆయన వర్గ "కాంగ్రెసు నియమావళికి విరుద్ధమని తీర్మానం పేర్కొన్నది.

—:o:—

కామరాజ్‌కు ఎండిన వరి మొక్కల మాల

పాట్నా, అక్టోబర్ 26 : బీహార్ పర్యటనలో రెండవ రోజున కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు తీవ్ర క్షామపు ప్రాంతాలకు గురి అయిన ప్రాంతాలలో 100 మైళ్ల కారులో ప్రయాణంచేశారు.

బీహార్‌రాష్ట్రంలో నేటికి 61 దినాల నుండి వర్షంలేదు.

వందమైళ్ల పర్యటనలో శ్రీ కామరాజుకు సుమారు 50 వేల మంది ప్రజల స్వాగతం చెప్పారు. ఆయన వో దజను సభలలో ప్రసంగించారు.

కొన్ని చోట్ల గ్రామస్థులు ఎండిపోయిన వరిమొక్కలతో కట్టిన ఆర్చీలుపెట్టి శ్రీ కామరాజుకు స్వాగతం ఇచ్చారు. ఒకచోట కాంగ్రెసు అధ్యక్షునికి ఎండిపోయిన వరి మొక్కలతో చేసిన మాలవేయగా, శ్రీ కామరాజ దానిని అత్యంత వినారవదనంతో స్వీకరించారు.

—:o:—

న్యూయార్క్, అక్టోబరు 27 : దక్షిణాఫ్రికా చమురు సప్లయిని అంతర్జాతీయంగా నిషేధించవలసిందిగా ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధిసభకు చెందిన వలసతత్వ వ్యవహారాల ప్రత్యేక సంఘం కోరింది.

మండలాలవల్లనే జాతీయ ఆహార విధానం అమలు

సుబ్రహ్మణ్యం ప్రశంస: మండలాల రద్దువల్ల ఆహారవాణిజ్యం వ్యక్తులపరం కాగలదని హెచ్చరిక

పాట్నా, అక్టోబర్ 27 :

జాతీయ ఆహార విధానాన్ని క్రమబద్ధం చేయడంలో ఆహార మండలాలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకొన్నవనీ. వాటిని రద్దు చేసినట్లయితే ఆహార వాణిజ్యం ప్రైవేటు వర్తకుల చేతుల్లోకి పోతుందనీ, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆహారమండలాలు రద్దుచేసినట్లయితే బీహార్ భూపతులమై పోతుందని ఆయన పేర్కొన్నారు.

ఆహారమండలాలు లేకపోయినట్లయితే, బహిరంగంగా మార్కెట్లలో లభించధాన్యాలు కొనుక్కోమని చెప్పడంతో కేంద్రానికి కొరత రాష్ట్రాల బాధ్యత తీరిపోయి ఉండేదనీ, కొరత రాష్ట్రాలు మార్కెట్లలో సరుకు టన్నులు కూడా సంపాదించుకోలేక పోయేవని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఆహారమండలాలు ఉండటం, జాతీయ ఆహార అవసరాలను రూపొందించుకుని, మిగిలిన అయిన ధాన్యాలతో వాటిని కేంద్రం సర్దుబాటు చేసుకొనగలుగుతున్నదని ఆయన అన్నారు.

బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలోని కొరత ప్రాంతాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఒక కార్యక్రమాన్నిపరిశీలిస్తున్నదనీ, ఆయనచెప్పారు. తాము ప్రస్తుతం అనుసరిస్తున్న దిగుమతుల విధానాన్ని సమీక్షించటానికి ఆయన నిరాకరించారు.

లక్ష టన్నుల ధాన్యాల తాత్కాలిక కేటాయింపు

ఆహార కొరతను ఎదుర్కొనగలిగేందుకు కేంద్రం బీహార్‌కు లక్ష టన్నుల ఆహార ధాన్యాలు తాత్కాలికంగా కేటాయించిందనీ, శ్రీ సుబ్రహ్మణ్యం విలేకరులతో చెప్పారు.

పరిస్థితిని సమీక్షించి, అవసరాలను బట్టి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఆగ్నేయాసియాలో జాతీయ వాదం

కమ్యూనిజం ప్రతిఘటనకు పిలుపు: వివిధ దేశాల అధినేతల విశ్వాసం

న్యూఢిల్లీ, అక్టోబరు 27:

ఆగ్నేయాసియా దేశాలు విదేశాలనుండి ఏ రాజకీయ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ఆర్థిక ప్రగతి, సాంఘిక న్యాయాలతో కూడిన బలీయమైన జాతీయ విధానాన్ని అనుసరించడమే ఏకైక మార్గమని ఈ ప్రాంతం దేశాల నాయకులు స్థూలంగా అభిప్రాయపడుతున్నారు.

ఆగ్నేయాసియాలోని కొన్ని దేశాలలో ఇటీవల పర్యటించిన పి.టి.ఐ. విలేకరి సైగాన్ తెలుపుతున్నారు.

ఆగ్నేయాసియాలో శాంతి, సుస్థిరతలకు విఘాతం కలిగిస్తున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి, వియత్నామ్ యుద్ధాన్ని గురించి వివిధ దేశాల నాయకుల అభిప్రాయాలు వేర్వేరుగా వున్నాయి.

ఆసియాపై మైత్రీం దేశాలుంచాలన్న భావంతో విస్తరణ లక్ష్యం కలిగివున్న దేశం కమ్యూనిస్టుకైనా సాలని మలేసియా తాయిలాండ్‌లు అభిప్రాయపడుతున్నవనీ, తమ దేశసరిహద్దులో దురాక్రమణ చర్యలు కొనసాగుతున్న అనుభవాలను బట్టి ఈ నాయకులు పై విధంగా అంగీకరించారనీ, పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

రక్షణ మంత్రి చవాన్

బొంబాయి, అక్టోబర్ 27 : సెంట్‌జార్జి ఆస్పత్రిలోనుండి రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు విడుదలై బయటికొచ్చారు. ఆయనకు అక్టోబర్ 15వ తేదీన ఉదర వ్యాధికి ఆపరేషన్ జరిగింది.

పూర్తిగా విశ్రాంతి తీసుకొనమని వైద్యులు ఆయనకు సలహా ఇచ్చారు. అందుకు బొంబాయిలోని తన స్వగృహానికి నేడు వెళ్లారు.

బంగారం దొంగ రవాణాకు కుట్ర

మరొక ఇద్దరు నిందితులకు పోలీసు కస్టడీ

బొంబాయి, అక్టోబర్ 27 : బంగారం దొంగ రవాణా కుట్ర కేసు సందర్భంగా కేంద్ర నేరపరిశోధకసంస్థ ఆలీబాగ్‌లో కస్టడీలోకి తీసుకొనబడిన మరి ఇద్దరు నిందితులు బాంగి యూసెకోలి, చోట్యా కోలీలను పోలీసుల కస్టడీలో ఉంచవలసిందని, చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేట్ శ్రీ వి.ఎం. గౌసీ నేడు ఉత్తర్వులు జారీచేశారు.

ఈ కుట్రలో పందెవు గుర్రాల యజమాని టి.జి. గోహోకర్, మరి 16 మందికి సంబంధం ఉన్నట్లు ఆరోపించబడింది.

నిందితులిద్దరికీ టి.జి. గోహోకర్‌తోనే సరాలీలో ఉన్న గ్రెగరీ ఆల్మీ డియాతోను సంబంధం ఉన్నదనీ, బంగారం దొంగరవాణాకు ఉపయోగించటానికి వారికి రెండు యాంత్రిక పడవలున్నవనీ, పి.బి.ఐ. అధికారి ఒకరు నేడు కోర్టులో చెప్పారు.

ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

మని శ్రీ అప్పారావు కోరుతూ మంత్రి తీర్మానం చేశారు.

ఎ. వి. ఎన్. కళాశాల విద్యార్థులు సుమారు 1500 మంది ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు కూడ ఈ రోజు సమ్మె చేశారు.

గుంటూరు విద్యార్థుల సమ్మె

గుంటూరు,అక్టోబరు 27

విశాఖలో ఉక్కు కర్మాగారం నెలకొల్పగలుగునని వెంటనే ప్రకటన చేయాలని కోరుతూ స్థానిక హిందూ కళాశాల, ఎ. సి. కళాశాల విద్యార్థులు నేడు తరగతులకు గైరు హాజరయారు. శ్రీ బందారోటేశ్వరరావు (కొన్నలరు) అధ్యక్షతను, అభివుక్త బహిరంగ సభ జరిగింది. కేంద్ర ప్రభుత్వ జాప్య వైఖరిని మిమర్శిస్తూ శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి (స్వతంత్ర), జి. వి. పుట్టయ్య శాస్త్రి (కాంగ్రెసు), కె. రఘురావు (ఐక్య సంఘ) ఎస్ ఎస్. నీలాపతి (పి. ఎస్. పి.) మాట్లాడారు.

విశాఖపట్నంలో హర్తాళ్

విశాఖపట్నంలో మెయిన్ బజారులో కూరగాయల మార్కెట్‌లోను హర్తాళ్ జరుగుతున్నారు.

ఉదయం నుంచీ, సిటీ బస్సులు సైకిళ్లు రిక్షాలు నడవటంలేదు. పరిస్థితి ఇప్పటికి సరకు ప్రశాంతంగానే ఉంది.

శ్రీ అప్పారావుకు ప్రభుత్వము వైద్య సౌకర్యం అందచేస్తున్నది. ఆయన బరువు క్రమంగా క్షీణిస్తున్నది.

శ్రీ అప్పుదొర (ఎం.ఎల్.ఏ) ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి వెంటనే విశాఖపట్నం ఉక్కు కర్మాగారంపై ప్రకటన చేయడం ద్వారా, పరిస్థితులలో జోక్యం చేసుకోమని విజ్ఞప్తి చేశారు.

శ్రీ అప్పారావు ప్రమాద స్థితిని నివారించడానికి యిదే మార్గమని విజ్ఞప్తి చేశారు.

చేయించే బాధ్యత వహిస్తారు.

బొకారో కర్మాగారం నిర్మాణాన్ని అజరు యిషి చేసేందుకు ఇప్పటికప్పుడే 10 మంది సోవియెట్ నిపుణులు కర్మాగార ప్రాంతంలో ఉన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి పోటీ విషయం

ఇంకా నిర్ణయానికి రాలేదని జవాబు

హైదరాబాద్, అక్టోబరు 26 — శ్రీ తిమ్మారెడ్డిగారు ఎన్నికలలో పోటీ చేయటంలేదని వ్యాపించిన వదంతులను ఆయన దృష్టికి తెచ్చి, పోటీ చేస్తున్నారా లేదా అని విలేకరులు అడుగగా, "నేను అబద్ధం చెప్పదలుచుకోలేదు. అవకాశం చూచి చెపుతాను అయినా ఇంకా ఒక నిర్ణయానికి నేను రాలేదు. జిల్లాలలో అనేకమంది మిత్రులు తమ తమ జిల్లాలలో నన్ను పర్యటించమని కోరుతున్నారు. ఆ విధంగా అయితే, కాలాన్ని పూర్తిగా కాంగ్రెసును గెలిపించటంకోసం వినియోగించుకోవచ్చునని ఒక అభిప్రాయం వున్నది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా అది విద్యుక్త ధర్మం" అని ఆయన అన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం రెండవ తేదీనుంచి సమావేశమై, దరఖాస్తుల పరిశీలన ప్రారంభిస్తుందనీ, ప్రస్తుత సభ్యులు ప్రజల బాగోగులను గుర్తెరిగి ప్రవర్తిస్తున్నారా, ప్రజా ప్రతినిధులనని విరూపించుకోగలిగారా, కొందరు నియోజక వర్గాలు మార్చుకొని ఎందుకు వేరు స్థానాలనుంచి దరఖాస్తులు వేశారు. అనే విషయాలు అన్నీ విపులంగా చర్చిస్తుందని తిమ్మారెడ్డి అన్నారు.

పార్లమెంటులో కొందరు అవకాశవాదులు కూడ సభ్యులుగా వున్నారని కొందరు చేసిన వ్యాఖ్యానాలు తమ దృష్టికి వచ్చాయనీ, శాసన సభలలో కూడ అటువంటి వారు లేకపోలేదని, కాంగ్రెసు టికెట్టుకోసం దరఖాస్తులు చేసిన వారిలో అటువంటివారు వున్నారు అనే విషయం కూడ ప్రదేశ్ ఎన్నికల సంఘం పరిశీలించగలదని తిమ్మారెడ్డి అన్నారు.

తరఖాస్తులు పెట్టినవారిని కూడా టికెట్టు ఇచ్చే అవకాశం వున్నదా అని అడుగగా, అర్హులైనవారు వుంటే, అట్టి సందర్భాలలో వారిని ఎన్నుకోవటం జరుగుతుందని ఆయన జవాబిచ్చారు.

కొన్ని జిల్లాలలో అధ్యక్షులు కార్యదర్శులను, కార్యదర్శులు అధ్యక్షులను బర్తరఫ్ చేసుకోవటం విషయం విలేకరులు ప్రస్తావించగా, "వారు తమ తమ సమావేశాలను గూర్చి ప్రదేశ్ కాంగ్రెసు కు నివేదికలు ఇవ్వవలసివుంటుంది. అవి అందగానే, వాటిని పరిశీలించి, తగుచర్య తీసుకోగలము. ఇటువంటివి ప్రదేశ్ కాంగ్రెసుకు తెలియపరచకుండా, పత్రికలలో ఎక్కటం విచారకరం అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. ఆచార్య రంగాకు ఎదురుగా చిత్తూరులో తిమ్మారెడ్డి నిలబడితే "అద్భుతంగా వుంటుంది" అని శ్రీ సంజీవరెడ్డి చేసిన వ్యాఖ్యానాన్ని శ్రీ తిమ్మారెడ్డి దృష్టికి తేగా "ఆయనే (సంజీవరెడ్డి) రంగాగారికి ఎదురు పోటీ చేస్తే ఇంకా బాగుంటుంది. లోగడ అలా ఒకసారి రంగాగారికి ప్రత్యర్థిగా ఆయన నిలబడలేదా యేమిటి? అందరికీ ఆ విషయం తెలుసు అని ఆయన జవాబిచ్చారు. శ్రీ తిమ్మారెడ్డి ఏ పెద్ద నాయకుడైనా రంగాగారి ఎదుర పోటీ చేయవచ్చు. కావాలంటే నేను సహాయం వుంటాను.

ప్రశ్న: మీకంటే పెద్ద నాయకులెవరు వున్నారు?

సమాధానం: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఎవి చేసిన ఇరువురు ఆంధ్రులు వున్నారు కాదా? వారిలో ఎవరియినా పోటీ చేయవచ్చుగదా.

ప్రముఖులైన ప్రజానాయకులు పోటీ లేకుండా గెలవటం అవకాశాలు కల్పించటం అన్నదానికి శ్రీ తిమ్మారెడ్డి సూచించారు. శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు పోటీ లేకుండా గెలవటం బాగుంటుందని లోగడ అనుకొన్నామనీ, కానీకొందరు ఆయనకు వ్యతిరేకంగా నిలబడవని కొందరినిపుడు కొల్పుతున్నారనీ, ఇది విచారకరమనీ శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. ప్రముఖ నాయకులు పోటీ లేకుండా గెలవటమనే సంప్రదాయాలు నష్టిస్తుంటం ఎంతో అసహనమని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ తిమ్మారెడ్డి పోటీ చేయటం లేదని అనగా, "విరూపులు దాఖలు చేయబడుదు ఆయన అభ్యర్థులుగానే వున్నారుగదా, అప్పుడు అలా ఎందుకు అనిపించలేదు" అని శ్రీ సంజీవరెడ్డి నిన్న నిలేశారుల సమావేశంలో చేసినవ్యాఖ్యానానికి సమాధానమిస్తూ "నాకు అప్పటికి అలా రాలేదు. వాటా ఆంధ్యంగా నాకు జ్ఞానోదయం అయింది." అని తిమ్మారెడ్డి అన్నారు.

—:o:—

బాన్, అక్టోబర్ 27: పశ్చిమజర్మనీ ఛాన్సెలర్ శ్రీ లుడ్విగ్ ఎర్హార్డ్ సంకీర్ణ ప్రభుత్వంలో వున్న ఫ్రీడెమాక్రాటిక్ పార్టీ నిందిన నలుగురు మంత్రులు నేడు రాజీనామా చేసినట్లు పశ్చిమ జర్మనీ వార్తాసంస్థ డి. ఎ. పి. తెలియజేసింది.

...జీట్రోఫీ క్రికెట్

...గ్ర, తేంక పోటీ

విజయవాడలో నిర్వహణ

విజయవాడ, అక్టోబరు 27—విజయవాడ క్రికెట్ టోర్నమెంటు కమిటీ ప్రతినిధులు శ్రీ పెద్దయ్య (అధ్యక్షులు), ఎం. ఎస్.రాజాజీ, ఎ. జి. మెడ్రీ, వై. వి. సుబ్రహ్మణ్యం పాలకోల్లాన్, టి. లక్ష్మీనరసాచారి, పి. ఎం. ఇక్బాల్, ఎం. ఎస్. రాజా (ఉపాధ్యక్షులు), కార్యదర్శి వి. గోవిందరాజులు (గౌరవ కార్యదర్శి), ఎస్. వెంకటరావు, టి. వెంకటేశ్వరరావు (సంయుక్త కార్యదర్శులు), టి.ఆర్. సుబ్బారావు (గౌరవ కోశాధికారి)గా ఎన్నికైనారు.

ఆంధ్ర మహిళా క్లబ్ ఆవరణలో శ్రీ టి. పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆర్. వెంకటులు, సెంట్రల్ జోన్ కార్యదర్శి శ్రీ టి. సత్యయ్య తదితరులు హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విజయవాడ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆర్. వెంకటులు, సెంట్రల్ జోన్ కార్యదర్శి శ్రీ టి. సత్యయ్య తదితరులు హాజరైనారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. సత్యయ్య ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, గుంటూరు వారి కోర్కెపై ఈ పోటీలు విజయవాడలో నిర్వహించడమైనది.

శ్యామసుందర్ టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, అక్టోబరు 27 : శ్యాము సుందర్ మెమోరియల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు స్థానిక యూత్‌లీగ్ ఆధ్వర్యాన ఈ నెల 21వ తేది నుంచి ఇక్కడ జరిగాయి. సింగిల్ మెడల్ పోటీలో 16 జట్లు, డబుల్స్ పోటీలో 16 జట్లు, నాన్ మెడలిస్ట్ పోటీలో 24 జట్లు పాల్గొన్నాయి. తీవరం, సుబ్బాడ, గుంటూరు, గుంతకల్లు మొదలైన ప్రాంతాలనుంచి ఆటగాండ్రు వచ్చి ఈ పోటీలో పాల్గొన్నారు.

ఫైనల్స్ పోటీలు జరిగాయి. గుంటూరు యూత్ లీగ్‌కు చెందిన శ్రీ టి.వి.ఎస్. వీరభద్రరావు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టుకు చెందిన శ్రీ వి. రమేశ్‌కుమార్‌పు వోడించి ఎంగిల్స్ ఛాంపియన్‌షిప్ నిల్చి గెల్చుకున్నారు. స్కోర్ 21—16, 21—14, 21—19

నాన్ మెడలిస్ట్ సింగిల్స్ ఫైనల్ పోటీలో శ్రీ టి.ఎ పద్మనాభరావు (తీవరం) శ్రీ రామకుమార్ (ఆఫీసర్స్ క్లబ్)ను వోడించారు. స్కోర్లు 21—16, 21—14, 21—16.

మెన్స్ డబుల్స్ పోటీలో యూత్ లీగ్ జట్టు శ్రీ టి.వి.ఎస్. వీరభద్రరావు, శ్రీ పి. కామేశ్వరరావులు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా జట్టుకు చెందిన శ్రీ వి. రమేశ్‌కుమార్, శ్రీ పి. హనుమంతరావులను వోడించారు. స్కోర్: 21—16, 21—15, 13—21, 16 21,21 12.

శ్రీ కొమాత్రరాజు (తీవరం)కు ప్రత్యేక బహుమతి అందించారు.

ఆఖరోజు సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. సత్యయ్య అధ్యక్షత వహించారు. యూత్ లీగ్ కార్యదర్శి శ్రీ కె. రామశేషు వివిధ బహుమతులు అందించారు. ఆంధ్ర ఎస్. ఎస్. నూర్యనారాయణ విజేతలకు ట్రోఫీలు, పతకాలు బహుమతి ప్రదానంచేశారు. శ్రీ సి. బాలకృష్ణ వందనసమర్పణచేశారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షత విధానాల నిర్మూలనకు చర్యలు

భద్రతామండలికి సమితి సర్వ ప్రతినిధిసభ విజ్ఞప్తి: తీర్మానం 85—2 వోట్లతో గెలుపు

బ్యూరోజ్యూనిటి, అక్టోబరు 26 : "దక్షిణాఫ్రికాలోను, నమీబియా ప్రాంతాలలోను జాతి వివక్షణ నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని భద్రతా మండలిని కోరుతూ బ్యూరోజ్యూనిటి సర్వ ప్రతినిధి సభ నేడొక తీర్మానం ఆమోదించింది.

సర్వ ప్రతినిధి సభకు చెందిన సాంఘిక వ్యవహారాల సంఘం రూపొందించిన ఈ తీర్మానాన్ని 85—2 వోట్ల తేడాతో ఆమోదించారు. 17 మంది వోటింగ్‌కు దూరంగా ఉండారు. ఆఫ్రో ఎసియన్ కార్యదర్శి శ్రీ కె. రామశేషు వివిధ సమర్థింపులు చేశారు.

సాంఘిక వ్యవహారాల సంఘం సిఫార్సు చేసిన మరి రెండు తీర్మానాలను కూడా సర్వ ప్రతినిధి సభ ఆమోదించింది.

జాతి వివక్షణ విధానాలను అణచివేయడానికి సమితి ప్రణాళిక సమకూరించి సమర్థమైన చర్యలు తీసుకోవాలని ఈ తీర్మానంలో అన్ని దేశాలను కోరింది.

దక్షిణాఫ్రికాపై చర్యలు తీసుకోవాలని భద్రతా మండలికి విజ్ఞప్తి చేసిన తీర్మానంలో సమీపంలో చర్యలు తీసుకోవాలో సూచించడం జరగలేదు. దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్షణ అంతర్జాతీయ శాంతి, భద్రతలకు తీవ్ర ప్రమాదకరంగా పరిణమించిన దని సర్వ ప్రతినిధి సభ భావిస్తున్నట్టు, ఈ తీర్మానంలో పేర్కొనడం జరిగింది. లోగడ సర్వ ప్రతినిధి సభ ఈ విషయంపై ఆమోదించిన తీర్మానాలను దక్షిణాఫ్రికా పాలకు చేయని విషయం కూడా ఈ తీర్మానంలో ప్రస్తావించడం జరిగింది.

అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు పేర్ల ప్రకటన

గుంటూరు, అక్టోబర్ 27—గుంటూరులోని అన్నామలై విశ్వవిద్యాలయంలో గుంటూరు 3వ తేదీనుంచి జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాలవాలీబాల్ పోటీలో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు పేర్లు ఇవి :

కె. కృష్ణబాబు (కెప్టెన్) ఎస్. కుమారస్వామి, వి. ప్రభాకరరావు, ఎస్ కనకరాజు, పి. పోసుయ్య, ఎ. ఎస్. శంకరరావు, ఎం. సింగిరెడ్డి, వి. చంద్రశేఖరరావు, టి. వి. గోపాలరావు, కె. సుబ్బారావు. స్టాండ్ బైస్: కె. సత్యనారాయణస్వామి, వి. సుబ్బారావు, సి. రామేంద్రరావు, ఆర్. పిచ్చేశ్వరరావు.

గుంటూరు హిందు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఆర్. సి. సత్యనారాయణ పోటీలకు గౌరవ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు.



కె. శేషుబాబు (కెప్టెన్)

రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ పి గ్రేడు సూపర్వైజర్లు

చీఫ్ ఇంజనీయరు ఉత్తర్వు

తాత్కాలికంగా నిలుపుదల

విజయవాడ, అక్టోబరు 25 : విద్యుచ్ఛక్తి శాఖలో చాలాకాలంగా చిన్నతరగతి ఉద్యోగంలో వుంటూ, కొండగ్రేడు సూపర్వైజర్లుగా నియమింపబడ్డవారిని వెనక్కి రప్పించి ఉద్యోగాలు పంపుతూ విద్యుచ్ఛక్తి పరికరాల కొన్ముల ముఖ్య ఇంజనీయరు (హైదరాబాదు) జారీచేసిన ఉత్తర్వులను సవరిస్తూ, దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి మంజూరుచేశారు.

ఆ తరహాలోనే అంగీకరించిన్యాయమూర్తి దానికి బదులు ప్రజాశాంతి నమకరించి సమర్థమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తర్వులు తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ ఆదేశం చేశారు. సభకు ఎం. ఎస్. ఆంజనేయులు న్యాయవాదులు శ్రీయుతులు బి. బాలసుబ్రహ్మణ్యేశ్వరరావు, జి. శ్రీహరిరావు హాజరయ్యారు.

చల్లపల్లిలో కళాశాల

శ్రీ శివరామప్రసాద్ షష్టిపూర్తి సందర్భంలో సన్నాహం

చల్లపల్లి, అక్టోబరు 26 : "నా షష్టిపూర్తి సందర్భాన నేడు జరిగిన ఈ సభ ప్రాంగణం (లక్ష్మీపురం)లో ఒక కళాశాల నిర్మాణం త్వరలోనే జరగవున్నది. ఇందుకు ప్రజలందరి కొంత నిధి సమకూలు చేశారు. మేము బాగా కలిసి, ఇంకా సమకూలుచేసి కాలేజి ఏర్పాటుచేయడం కృషి చేస్తాను." అని ఆరోగ్యమంత్రి శ్రీ దూళ్ళపల్లి శివరామప్రసాద్ నేడిక్కడ ప్రకటించారు.

కృష్ణా జిల్లా దివి తాలూకా చల్లపల్లి మండలంలోని లక్ష్మీపురంలో శ్రీ శివరామప్రసాద్ షష్టిపూర్తి ఉత్సవం నేడు వైభవంగా జరిగింది. సభకు కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి సభకు ప్రారంభోపన్యాసం జరిపారు. సన్మాన పత్రమును మంత్రి శ్రీపి. వి.జి. రాజు ఆవిష్కరించారు. సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ బోనపూడి సీతారామయ్య స్వాగతం చెప్పారు. శ్రీ కంటంనేని రాజగోపాల ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

సభా ప్రారంభానికి ముందు చల్లపల్లిలోని రాజాగారి కోటమీంచి లక్ష్మీపురంవరకు బ్రహ్మాండమైన పూలరేగులో తీసుకు వచ్చారు. సభా కార్యక్రమం అనుకున్న సమయానికి జరగలేదు. ప్రజలు విపరీతంగా వచ్చారు. చివరకు శ్రీ శివరామ ప్రసాద్ కూడా విచ్ఛేసి, చేసిన అనంతరం కొంత కేవలికి సభ సర్దుబాటు అయింది. చెక్కు సంభావనలు పుష్పమాలలతో శ్రీ శివరామ ప్రసాద్‌ను ముంచెత్తారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పంపించిన శుభాకాంక్ష సందేశాలు చదివారు. శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు వీటిని చదివారు.

పూర్వ రాష్ట్రగౌరవాధ్యక్షులు శ్రీ కొడాలి ఆంజనేయులుగారు ప్రసంగిస్తూ, ఈ సభలో పాల్గొన్న ప్రజా సమూహం శివరామ ప్రసాద్ మంచితనానికి చిహ్నమని, అతనికి కూలా ఉపకారం చేసే స్వభావం వారి సహజ గుణమని ప్రకటించారు. మంత్రి శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, చల్లపల్లి రాజా శ్రీ సంతోషే అయినా పేదల ప్రతినిధిగా వ్యవహరించారన్నారు. శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, రాజాగారికి ప్రజల పూర్వయంలో కాళ్ళకట్టి స్థానం కలదన్నారు.

నవంబరు 21 నుంచి పూనాలో బ్రిడ్జి పోటీలు

బొంబాయి, అక్టోబరు 27 : పూనాలో నవంబరు 21 నుంచి డిసెంబరు 5 వ తేదీ వరకు జాతీయస్థాయి బ్రిడ్జి పోటీలు జరుగనున్నవి. 400 మంది క్రీడాకారులు ఆటగాండ్రు ఈ పోటీలో పాల్గొంటారని తెలుస్తోంది.

నవంబర్ 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ బంద్

ప్రతిపక్షాల కార్యాచరణసంఘం నిర్ణయం: కన్వీనర్ ప్రసాదరావు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 27 : ప్రజాస్వామ్య అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబరు 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ బంద్ జరుపనున్నట్లు ప్రజా కార్యాచరణ సంఘం నేడు విజ్ఞప్తిచేసింది. ఈ సంఘంలో కాంగ్రెస్, వామపక్షాలు, జనసంఘం, పి.డి.పి, జాతీయ డెమోక్రటిక్ యూనియన్ కాంగ్రెస్, హిందూ మజ్దూర్ సంఘం మొదలైన పలు ప్రతిపక్షాలు సభ్యులుగా ఉన్నవి.

కార్యాచరణ సంఘం తరపున శ్రీ ఎస్.డి.ఎం. ప్రసాదరావు నేడు ఈ విషయం ప్రకటిస్తూ, బంద్‌ను పూర్తిగా విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా తమకున్న వివిధ వ్యవస్థలను వినియోగించడం జరుగుతుందని, అన్నిప్రతిపక్షాలూ విజ్ఞప్తిచేశారు.

అధిక ధరలు, పూట ధరలకు అదేరీతిగా పన్నులు పన్నులలో వైపరీత్యం, విపరీతమైన పన్నుల భారం, ఉచిత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా ఈ బంద్ జరుగనున్నదని ఆయన పేర్కొన్నారు.

పాలనా ప్రణాళికాలంలో విశాఖలో సమగ్రమైన టెక్స్‌టైల్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని, నాగార్జునసాగర్, పోలవరం ప్రాజెక్టులను వాటికంటేగానిదురుకేటాయించాలని, ప్రభుత్వ ప్రైవేటురంగాలలోని అన్ని రకాల ఉద్యోగులకూ, కరువుభత్యం పెంచాలని, భూమిలేని పేదలకు బంజరు భూములు పంచాలని కోరుతూనూ ఈ బంద్ జరుగుతున్నది.

ఈ కోరికలు అన్ని నిర్మాణ ప్రణాళికా సంబంధమైనవి గనుక, రేపటి నవంబరు బంద్‌ను విజయవంతం చేయవలసిన, కార్యాచరణ సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన అన్నారు.

బంద్ లోపల వాతావరణం నిరసనగా, రుసరుసలు మరీ పెరుగుతుందని, ఒకరు రెండు కులకు విజ్ఞప్తిచేసింది శ్రీ ప్రసాదరావు చెప్పారు.

బంద్‌లో పాల్గొనవలసింది ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, గ్రామ పెద్దలకు సంఘం విజ్ఞప్తిచేసింది. బంద్ లోపల ప్రజలందరు, జరిగించుటకు అవసరమైనంత సంఘం స్థానిక శాఖలకు ఆదేశం నిచ్చింది.

సంఘటితంగా, శాంతియుతంగా ఆధ్వర్యంలో ఉన్నదని ప్రభుత్వం తమ్మిడి వామపక్షాలు బంద్ జరుపవలసినదని, శ్రీ ప్రసాదరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కృతజ్ఞత

నా కుమార్తె చి. లక్ష్మి అన్న alias మణి గారి యువకుడు, B. Com (B. L.) (శ్రీ వంగాళ్ళపల్లి వారి కుమారుడు)కి తేది 24-10-66 న చదివిన ఉపనయనంలో పెద్దలు, బంధువులు, మిత్రులు మరియు ఆత్మీయులు విచ్చేసి, వివాహ సమయానికి విచ్చేసి మా పుత్రుణ్ణి ఆశీర్వదించి సత్యమంగానిండు చేసి ప్రతిదీ మా అంగా మాన్యులకు తెలియజేస్తున్నాము.

చి. వెంకటప్పశెట్టి,
పెద్దకొడుకు, మెడికల్ కె. గోపాలశెట్టి & ప్రదర్శన
103, అయ్యప్పనాయుడు వీధి, మద్రాసు—1.



ఎస్ కార్ట్ ట్రాక్టరు వాడండి.

వీకార్ట్ వ్యవసాయదారుని ఆదరండి. మీరు ఎస్‌కార్ట్ హార్వెస్టర్ ఎలా భూమిలోనికి వెళ్ళి ఎక్కువ పరిమాణాలను తోలుగా, చక్కగా, శ్రమలేకుండా తవ్వగలుగుతుందో చెప్పగలరు. ఉత్పత్తిని మరియు విదేశీయుగ్రహ్మిన ఎస్‌కార్ట్ ట్రాక్టరు తక్కువ ఖర్చులో మీరు లభించడమేమనుకు చేయగలరు. మరొక విషయం మీరు—ఇది భారత వ్యవసాయిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకంగా నిర్మాణం చేయబడింది. — మీ కొరకే నిర్మించబడింది.

రెండు సమూహాలలో లభించును.

ఎస్‌కార్ట్ 37...34.5H.P. ఎస్‌కార్ట్27W...28H.P.

ఉచిత ప్రదర్శనకు మీ దగ్గరి డీలరుపద్దకు వెళ్ళి అడగండి

ఎస్ కార్ట్స్ లిమిటెడ్
అగ్రికల్చరల్ డివిజన్ (సేల్స్ అండ్ సర్వీస్)
ఫరీదాబాద్

అదనపు ధర చెల్లింపు సక్కరలేదు

* ఫిలాస్ఫియల్ లాక్
* డూయల్ క్లచ్
* స్టాండర్డ్ డ్రాబార్ మరియు టూల్‌బాక్స్
* ఫెండర్ సీట్ (37 మాత్రం)
* ఎలక్ట్రిక్ లైట్లు, సెల్ఫు, స్టార్టర్, హార్న్.
* పేరియుల్ క్లీయరెన్స్
* లూ—స్టీల్ పి.టి.ఒ.
* టోయింగ్ హూక్
* ట్రాక్టర్ హూక్ (37 మాత్రం)

మరిన్ని సేల్సు మరియు సర్వీసు డీలర్లు:

టివ్ రాజ్ మోటార్సు (ప్రై) లిమిటెడ్, గుంటూరు-6, అనమ్ముకుస్ ఏజెన్సీస్, కోయంబత్తూరు-11. (బ్రాంచీలు: తిరువనంతపురం, మదురై, హార్వెస్ట్‌గోల్, కర్నూల్. (బ్రాంచీలు: పాండిచ్చేరి. రాజ్‌సర్స్, విజయవాడ-3. (బ్రాంచీ-నెల్లూరు. లక్ష్మి ఇంజనీరింగ్ కార్పొరేషన్, సికింద్రాబాద్. (బ్రాంచీ-గుంటూరు. పద్మా ఏజెన్సీస్, విశాఖపట్నం-2. శ్రీకృష్ణంరాజు కార్పొరేషన్, కాకినాడ-2. మరికార్ (మోటార్స్) లిమిటెడ్, తిరుచిరాపల్లి-1. (బ్రాంచీలు: లేపె, [illegible] (కరీంనగర్) మరియు పోల్కాట్-1. అగ్రో ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు-1. ఎస్ నెల్ ఏజెన్సీస్, మంగళూరు.

ADA/AGD/451



ఫిలిప్స్ బహదూర్
15RC069
పరిక్రొత్త పోర్టబుల్ M.W. ట్రాన్సిస్టర్ పెట్టె. తక్కువ బ్యాటరీ వ్యయముకొఱకు ప్రత్యేకంగా నిర్మించబడింది. లోపల బ్యాటరీ ఛాంబర్. 5 ట్రాన్సిస్టర్లు, 1 డయోడు.
ధర: రూ. 125/- బ్యాటరీ అదనం



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ ఫిలెట్టినా
B2CA59T
ఆకర్షణీయంగా పెయింట్ చేయబడిన సిజైల్ క్యాబినెట్. చేతికి అనువైనది. లోపల బ్యాటరీ ఛాంబర్. 2 వేవ్-బ్యాండ్లు, 6 ట్రాన్సిస్టర్లు, 2 డయోడ్లు.
★ ధర: రూ. 298/- బ్యాటరీలు అదనం



ఫిలిప్స్ ఫిలెట్టా సూపర్
B3CA47U/03
రెండు అరలుంది, జాజారుగా పెయింట్ చేయబడిన క్యాబినెట్. చేతికి అనువైనది. సెంట్రమిటీ ఇచ్చు తక్కువ వాల్యూలు, 3 బ్యాండ్లు. ఎ.సి/డి.సి మెయిన్స్.
★ ధర: రూ. 325/-

ఫిలిప్స్ రేడియోలలో సరిక్రొత్త రకాలు

ఇప్పుడు ఫిలిప్స్ డీలరు షాపులో ఇవి ప్రదర్శింప బడుతున్నాయి

ఈ పండుగ తరుణాన్ని మఱపురానిదిగా చేసుకోండి - ఓ ఫిలిప్స్ రేడియో కొనుక్కోండి. టేబుల్ మోడలు లేక పోర్టబుల్. ట్రాన్సిస్టర్ లేక మెయిన్స్ సెట్టు.... మీకు నిది కావాలో అది ఫిలిప్స్ మీకు యివ్వగలదు. మరి, ప్రతి ఫిలిప్స్ రేడియోలో—ఫిలిప్స్ యొక్క ప్రపంచ వ్యాప్తమైన అనుభవం, పరిపూర్ణమైన సాంకేతిక పరిజ్ఞానం యిమిడి వున్నాయి.

మీరు రేడియో కొనే ముందు నిపుణుడైన మీ ఫిలిప్స్ రేడియో ఉత్పత్తి-సంప్రదించండి

మీ ఫిలిప్స్ రేడియో డీలరు అంటే ఫిలిప్స్ రేడియో పొందిన నిపుణుడు-నమ్మదగిన రేడియోను ఎంచుకొనడంలో మీకు సహాయం పడగలరు.

మరి, మీరు ఫిలిప్స్ రేడియో కొన్నప్పుడు గ్యారంటీ కార్డును అడిగి తీసుకోండి. ఆ కార్డులో మీరు గ్యారంటీ కాలంలో-దాదాపు దేశంలోని ఏ ఫిలిప్స్ డీలరు వద్దనైనా ఉచితంగా ఫిలిప్స్ సర్వీసు పొందగలరు!

service

ఫిలిప్స్ మైనర్—B4CA57A
పిక్చర్ క్యాబినెట్. సుందరమైన హైనోట్ టోన్ కంట్రోల్, రెండు పొజిషన్ల బ్యాండ్ స్విచ్. ఏకపక్ష కనెక్షన్. M.W. మరియు S.W. కొఱకు లోపల అమర్చబడిన ఏరియల్స్. 6 వాల్యూలు, 4 వేవ్-బ్యాండ్లు.
★ ధర: రూ. 485/-



ఫిలిప్స్ మేజర్—B5CA57A
అమరికమైన లో-లైన్ క్యాబినెట్. అందమైన డాష్-బోర్డు డయల్. రంగస్థల వైభవంకోసం యిరువైపులా అమర్చబడిన లౌడ్‌స్పీకర్లు. ఏకపక్ష మరియు ఎక్స్‌టెన్షన్ లౌడ్‌స్పీకర్ కనెక్షన్లు. M.W. మరియు S.W. కొఱకు లోపల నిర్మించబడిన ఏరియల్సు. 6 వాల్యూలు, 4 వేవ్-బ్యాండ్లు. ఎసి మెయిన్స్.
★ ధర: రూ. 645/-

ఫిలిప్స్ మ్యాట్రో—B6CA37A/01
సొగసైన వాల్‌నట్ క్యాబినెట్. స్వరాల పోలు తగ్గుల పునరుత్పత్తి కొఱకు టై-యాంప్లీ సాధనం. ఇరువైపులా అమర్చబడిన లౌడ్‌స్పీకర్లు. ఎక్కువ పార్ట్-వేవ్ స్టేషన్లు వినబడుటకు టై-క్యాప్ బ్యాండ్ స్ప్రెడింగ్. బ్యాండ్ విస్తృత కంట్రోల్. S.W. మరియు M.W. కొఱకు లోపల నిర్మించబడిన ఏరియల్సు. ఏకపక్ష కనెక్షన్. 7 వాల్యూలు, 6 వేవ్-బ్యాండ్లు.
★ ధర: రూ. 898/-



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ మైనర్
B4CA59T
పిక్చర్ క్యాబినెట్. సుందరమైన హైనోట్ టోన్ కంట్రోల్. బ్యాండ్ స్విచ్. డయల్ లైటు, ఏకపక్ష కనెక్షన్. M.W. మరియు S.W. కొఱకు లోపల నిర్మించబడిన ఏరియల్స్. 7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడ్లు, 4 వేవ్-బ్యాండ్లు.
★ ధర: రూ. 485/- బ్యాటరీ అదనం



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ పోర్టబుల్
L4CA38T/03
ఓబుల్ మోడలుకుండే పొడవాటి యాంటెన్నా గల పోర్టబుల్. శ్రేష్ఠమైన స్వరము. 7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడ్లు, 3 వేవ్-బ్యాండ్లు.
★ ధర: రూ. 485/-
బ్యాటరీలు మరియు లెదర్ కేస్ అదనం

ఫిలిప్స్ అంటెన్నా
సుస్పష్ట ప్రసార గ్రహణానికి ఫిలిప్స్ ఏంటెన్నా—నిర్దిష్టమైన డాల్ రోర్ ఏరియల్ ఉపయోగించండి.
ధర: రూ. 14/- (పన్నులు అదనం)

*అన్ని ధరలు ఎక్సయిజ్ సుంకంతో సహా (ఇతర పన్నులు అదనం)

శ్రేష్ఠతే చూచేది? పొందండి

PHILIPS ఫిలిప్స్ రేడియో

IMTPAR 7919

గంటల పట్టిక

శ్రీ పరాభవనామ సం. ఆశ్వయుజ బ. అష్టమి 1966 సం. అక్టోబరు 28 శుక్ర. సూర్యోదయం: ఉ. 6.7, అస్తమయం: సా. 3.29. వర్జ్యం లేదు.

1966 అక్టోబరు 29 శనివారం రాహు: పూర్వాహ్ణం: ప. 3.00 అపరాహ్ణం: సా. 5.30 యమగండం: ప. 1.30 మొదలు 3.11 వరకు. తి. 4.13 మొదలు 5.57 వరకు.

ఆంధ్రపత్రిక

లారులేయని యొవరించిన
సరవర యుత్రియము తన మనంబునకగు దా
రులకు నవి పేరుకునికి
పరాయణము పరమ ధర్మ పథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. ఆశ్వయుజ శు. చతుర్థి శుక్రవారం

పార్లమెంటులో క్రమశిక్షణ సమస్య

—:o:—

పార్లమెంటు సమావేశం దగ్గరకు వస్తున్నకొద్దీ కాంగ్రెసు వర్గానికీ, ప్రభుత్వానికీ కూడా ఒక రకమైన సమస్య ఎదురవుతున్నది. క్రిందటిసారి సమావేశంలోనే ఈ సమస్య గట్టిగా తలఎత్తింది. అది పార్లమెంటులో క్రమశిక్షణ పాటింపజేసేసమస్య. ఆ క్రిందటి అనుభవాన్ని బట్టి ఇప్పుడు ఆ సమస్యను గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఏర్పడిపోయింది. ఇందుకు ఇది ఒక్కటే గాక ఇతరమైన కారణాలు కూడా ఉన్నాయి.

